
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం 6
జనవరి 2025



## బీటెక్ విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత






# వణికిస్తున్న చలి

గణనీయంగా పడిపోతున్న పగటి ఉష్ణోగ్రతలు

బయటికి రావాలంటేనే భయపడుతున్న జనం

అవస్థలు పడుతున్న విద్యార్థులు, ఉద్యోగులు

రాత్రిళ్లు వణికిపోతున్న వృద్ధులు, చిన్నారులు

భద్రాద్రి కొత్తగూడెం

పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో చలి తీవ్రత అమాంతం పెరిగింది. ఉమ్మడి జిల్లా ప్రజలను గజగజా వణికిస్తోంది. దీంతో ఉదయాన్నే స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, విధులకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు రాత్రివేళల్లో వణికి పోతున్నారు. ఇక సాధారణ ప్రజలు కూడా తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. రానున్న మూడు రోజులపాటు జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ - మిగతా3లో

# గౌడ్‌లు రాజకీయంగా చైతన్యమంత మవ్వాలి

గౌడ్ ల సంక్షేమానికి కృషి నాయుడు సత్యనారాయణ గౌడ్

గౌడ సంఘాలన్నీ ఐక్యమవ్వాలి బాలసాని

జిల్లావ్యాప్తంగా గౌడ సంఘాలన్నింటిని ఒకే వేదిక మీదకు తెచ్చేందుకు కృషి చేస్తాం అమరగాని



## కాంగ్రెస్ హామీలు అబద్ధం..
## వరంగల్ డిక్లరేషన్ మోసం

**కృష్ణకాలనీ, జనవరి 5 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అబద్ధం..చివరకు వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఎకరానికి రూ.15వేలు ఇస్తానని మోసం చేసిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే సీఎం రేవంత్‌రెడ్డికి ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని గత్యంతరం లేని పరిస్థితులో శనివారం క్యాబినెట్ మీటింగ్ పెట్టి రైతు డిక్లరేషన్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో వరంగల్‌లో నిర్వహించిన సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని రైతు డిక్లరేషన్ చేసి, ఇప్పుడు రూ.12వేలు ఇస్తానని రైతులను మోసం చేసిందని అన్నారు. రైతుల కిచ్చిన హామీల గురించి అడిగితే ప్రభుత్వం ముఖం చాటేస్తున్నదని మండిపడ్డారు. అంతే కాదు.. రూ.2లక్షల రుణమాఫీ ఇప్పటి వరకు కొద్దిమందికి మాత్రమే జరిగిందన్నారు. రైతుభరోసా పూర్తిస్థాయిలో రుణమాఫీ, సన్న, దొడ్డ వడ్లకు రూ. 500బోనస్, వృద్ధులకు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, మహిళలకు రూ. 2,500, రూ.500కే గ్యాస్, నిరుద్యోగ

## వణికిస్తున్న చలి

-మొదటిపేజీ తరువాయి

శాఖ అధికారులు ఇప్పటికే ప్రకటించారు. అదీగాక గడిచిన పది, పదిహేను రోజులుగా జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పగటి పూట కూడా వాతావరణ చల్లగా ఉంటోంది. ఉదయం 8 గంటల వరకూ మంచు కురుస్తోంది. సాయంత్రం ఆరు దాటాక ఇళ్లలోని జనాలు బయటకు రావడం లేదు. నిత్యం జనం సంచారంతో, వాహనాల రాకపోకలతో రద్దీగా కనిపించే రోడ్లు కూడా చీకటి పడగానే ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అయితే, వృద్ధులు, చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పడిపోయిన ఉష్ణోగ్రతలు. వాతావరణ మార్పుల కారణంగా మునుపెన్నడూ లేనంతగా ఈ సంవత్సరం పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. ప్రధానంగా గడిచిన పక్షం రోజులుగా 12 నుంచి 17 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇటీవల ఖమ్మం జిల్లా కామేపల్లిలో 19 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. 20 రోజుల క్రితం భద్రాద్రి జిల్లాలో 14 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం. దీంతో అవకాశమున్న వాళ్లు చలిమంటలు వేసుకుంటున్నారు. చలిని తాళలేని వారికి దగ్గు, జలుబు కూడా వస్తున్నాయి.

**జాగ్రత్తలు తీసుకోవాలి..**

చలి తీవ్రత పెరుగుతోంది. ఫలితంగా వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. చల్లగాలులు బాగా వీస్తున్నాయి. ఇలా ఎక్కువగా చలి ఉంటున్నప్పుడు పిల్లలను, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రతీ అరగంటకు వేడినీళ్లు తాగించాలి. చలికోట్లు ధరిస్తూ శరీరం వేడిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. తినే ఆహార పానీయాలు కూడా వేడిగా ఉండేలా చూసుకోవాలి. చల్లని పదార్థాలు తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముఖ్యంగా బయటి ఆహారం తీసుకోవద్దు. జలుబుతో బాధపడుతున్న వారు ఆవిరి పట్టుకోవాలి. చలిగాలులు వీస్తున్న సమయంలో బయట తిరగవద్దు. -డాక్టర్ పుష్పలత, ఎండీ జనరల్ మెడిసిన్

# కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు

## రేవంత్ రెడ్డి మాత్రం రాబందుగా మిగిలిపోతారు

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే అని విమర్శించారు. ఈ ద్రోహాన్ని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించరని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని అన్నారు. కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు. డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో




డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు. ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న.. ఇదే కాంగ్రెస్ తీరు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ నుంచి రాహుల్ దాకా రైతులకు చెప్పిందేంటి? చేసిందేంటి అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా అని నిలదీశారు. దీనికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో రేరవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలని అన్నారు. నమ్మించి నయవంచన చేసినందుకు రాహుల్ గాంధీ 70 లక్షల మంది రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. మ్యానిఫెస్టోలో రైతులకిచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోనందుకు ముఖ్యమంత్రి ముందుగా రాష్ట్ర రైతాంగం ముందు లెంపలేసుకోవాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు రైతుభరోసాపై మాట మార్చినందుకు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలన్నారు.

**తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే : కేటీఆర్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల పరిస్థితులు బాగుండేదని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. సీఎం పదవిలో కూర్చొని రేవంత్ రెడ్డి తెలంగాణను కించపరిచారని విమర్శించారు. ఎవరిని మోసం చేయడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని దివాళాకోరు మాటలు ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించారు. దేశంలో అత్యధిక జీతాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం గురించి రేవంత్ అవమానకరంగా మాట్లాడారని కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ఇచ్చింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణలోనే ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దిగజారిందని రేవంత్ మాట్లాడడం వారిని అవమానపరచడమే అని అన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి అనేక గొప్ప కార్యక్రమాలను ఎంతో కృషితో పూర్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగుల స్థితిగతులపైన సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం కాదు కాంగ్రెస్ నేతల మానసిక పరిస్థితి బాగోలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే అని విమర్శించారు. మూర?ంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైందని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాద్‌లో హైడ్రా, మూసీతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని కేటీఆర్ అన్నారు. సంవత్సరంలో లక్షా 38 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు.కేసీఆర్ అప్పు చేస్తే ప్రజలకు పంచారని.. మరి రేవంత్ అప్పు చేసి ఢిల్లీకి మూటలు పంపుతున్నారా అని ప్రశ్నించారు. దివాలా తీసింది తెలంగాణ రాష్ట్రం కాదు అని.. దివాళా తీసింది రేవంత్ రెడ్డి మెదడు అని ఎద్దేవా చేశారు. రూ. 5,943కోట్ల రెవెన్యూ మిగులుతో రాష్ట్రాన్ని అప్పగించామని తెలిపారు. రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్లు అబద్ధం మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## పాలవీర కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా



సత్తుపల్లి జనవరి5 ప్రజా జ్యోతి.

వేంసూర్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన,పాలవీర వెంకమ్మ ఇటీవల మృతి చెందినారు. ఆదివారం ఆమె దశదిన కర్మ కావడంతో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి స్వగృహానికి వెళ్లి,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు,సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

## వాసవిక్లబ్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన గంగిశెట్టి



సత్తుపల్లి జనవరి5 ప్రజా జ్యోతి.

వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ 2025 అధ్యక్షులుగా సరాబు శివనాథ ప్రభు, కార్యదర్శిగా గోళ్ళ ప్రసాద్, కోశాధికారిగా రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ గంగిశెట్టి జగదీష్ కుమార్ వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పోలిశెట్టి శివకుమార్, వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్,ఏపూరి పురుషోత్తమరావు,గుండు శ్రీనివాసరావు,అత్తులూరి పురుషోత్తమరావు, పసుమర్తి గోపాల్ రావు, వనమా నరేష్ తదితరులు పాల్గొని అభినందించారు.

## CPMపార్టీ ఆధ్వర్యంలో కోయిల రాములు కుటుంబానికిఆర్థిక సహాయం



కారేపల్లి, జనవరి 5, ప్రజా జ్యోతిబీ

సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన CITU సీనియర్ నాయకులు కోయిల రాములు కుటుంబానికి సిపిఎం మాదారం శాఖ,మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బియ్యం, ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సహాయం వారి కుమారుడు కోయిల మధుకు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, సీనియర్ నాయకులు తుమ్మోజు రామ్మూర్తి, మండల కమిటీ సభ్యులు గుగ్రం వెంకన్న, పొట్లకాయల రమేష్, బాగం వెంకట అప్పారావు, కావేటి రాములు,గుంపెనపల్లి నరసింహారావు,పాపినేని నాగేశ్వరరావు, కంచం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ పేరల్లి ప్రవీణ్ అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

-ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి



చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ షీటర్ పేరల్లి ప్రవీణ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. 2024 డిసెంబర్ 14 న నగరంలోని ఇందిరానగర్ ప్రాంతంలో రోడ్డు ను అక్రమంగా అక్రమించి వేసిన రేకుల షెడ్ ను విధినిర్వహణలో భాగంగా జేసీబీ తో తొలగించి వెళ్తున్న మున్సిపల్ సిబ్బంది పై ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అడ్డుకొని దౌర్జన్యంగా దాడులు చేసి ఐరాన్ రాడ్ తో జేసీబీ అద్దాలను పేరల్లి ప్రవీణ్ అతని సోదరుడు రవికుమార్ ధ్వంసం చేసిన ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. అప్పటి నుండి పరారీలో వున్న నిందితుడు భూకబ్జాలు చేస్తూ...బెదిరింపులు పాల్పడుతూ... డబ్బులు డిమాండ్ వంటి వరుస నేరాలు చేస్తున్న నేపథ్యంలో సెక్షన్ 111 BNS చట్టం కింద కేసు నమోదు చేసి శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. గతంలో ఓ హత్య కేసుతో పాటు దోపిడీ, దౌర్జన్యలు, హత్యాయత్నం వంటి మూడు కేసుల్లో నేరాలు రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ.... సత్ప్రవర్తనతో జైలు నుండి విడుదలై తిరిగి నేర ప్రవృత్తి కొనసాగిస్తున్నాడని తెలిపారు. గతంలో ఇతనిపై ఖమ్మం , నల్గొండ జిల్లాలో నమోదు అయిన సుమారు 30 కేసుల్లో 21 కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్న పేరల్లి ప్రవీణ్ కుమార్ ఏదైనా భూ వివాదం వుంటే తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా అక్రమించడం, బాధితులపై దౌర్జన్యం చేయడం, అడ్డుకున్న వారిని చంపుతానని బెదిరించడం నైజంగా మారిందని తెలిపారు. ఎవరైనా సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వరుస నేరాలకు పాల్పడినట్లయితే వారిపైన ఆర్గనైజ్డ్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.

## లబ్ధిదారుని ఇంటికే సంక్షేమ పథకాలు ఎంఎల్ఏ మట్టా

-కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదల అభివృద్ధి ఎంఎల్ఏ.

సత్తుపల్లి జనవరి5 ప్రజా జ్యోతి.



లబ్ధిదారుని ఇంటికే సంక్షేమ పథకాలు వినూత్న కార్యక్రమాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 17 మంది ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన, లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి, ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి, తెలుసుకొని వారికే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. పట్టణంలోని 3,4,6,10,13,15 20,17 వార్డులలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారుని ఇంటికి వెళ్లడం,వారిని మందలించటం,వారి ఆరోగ్య ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని, కుటుంబ సభ్యులందరికీ కలుసుకోవడం వల్ల వారు ఎంతో ఆనందపడతారని, ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. వార్డులలో కాలినడకన నడుస్తుంటే, డ్రైనేజ్ వ్యవస్థ రోడ్ల పరిస్థితి,మున్సిపాలిటీ ప్రజల ఇబ్బందులను నేరుగా చెప్పటంతో, సమస్యలు తెలుస్తున్నాయని,నేరుగా వాళ్లే వచ్చి చెప్పడం వల్ల త్వరలోనే కొన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ విధంగా చెక్కులు పంపిణీ చేస్తుంటే మహిళలు తమ ఇంటి ముందు ఆమెకు ఘన స్వాగతం పలుకుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, తోట సుజలా రాణి, పద్మజ్యోతి,దూదిపాళ్ళ రాంబాబు,గోలి శ్రీనివాస్ రెడ్డి, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు,రఫీ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, పింగళి సామేలు,గంగ్ర విజయ సారధి రెడ్డి, వీరివాడ భూషణం, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన డోజర్ ట్రాక్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా

-పారిశుధ్య కార్మికులకు పి.పి.టి కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

సత్తుపల్లి జనవరి5 ప్రజా జ్యోతి.





మున్సిపాలిటీ అభివృద్ధికి నూతన డోజర్ ట్రాక్టర్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం మున్సిపాలిటీలో నూతనంగా కొనుగోలు చేసిన డోజర్ ట్రాక్టర్ ఆమె ప్రారంభించారు. అనంతరం పరిశుద్ధ సిబ్బందికి పిపిటి కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ రోజు,రోజుకి అభివృద్ధి చెందాలని, పారిశుద్ధ్యం పైనే ఎక్కువ దృష్టి సారించాలని, ప్రజల శ్రేయస్సు కోసమే మేము ఉన్నామని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది సుమారు 70 మందికి చలికాలం కారణంగా స్వెటర్లు, ఎప్రాన్స్, గమ్ షూస్, గ్లౌజులను పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులు డ్రైనేజీలో దిగినప్పుడు లోపల ఏమి ఉంటాయో తెలియదని,వారికి ఏమీ జరగకూడదు అనే ఉద్దేశంతోటి వీటిని పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పన్ కూసంపూడి మహేష్, కమిషనర్ రవిబాబు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,రఫీ,గంగ్ర విజయ సారధి రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,తోట సుజలరాణి,పద్మజ్యోతి కంటే నాగలక్ష్మి పారిశుద్ధ్య సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ 01-02-2025**

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి గురుకుల పాఠశాలల్లో చేపట్టే అడ్మిషన్లకు ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ చేపట్టింది. అయితే ఈ ఏడాది చేరికల్లో కొన్ని మార్పులను చేసింది. గతంలో ఆధార్‌కార్డు, సెల్?ఫోన్? నెంబర్? ఉంటే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. కానీ ఈ ఏడాది నుంచి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ముందే సమర్పించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

**గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం**

గతంలో 5 తరగతికి ఒకసారి, 6 నుంచి 9 తరగతుల్లో అడ్మిషన్లకు మరో విడత దరఖాస్తులను స్వీకరించేవారు. ప్రవేశ అర్హత పరీక్షను సైతం వేర్వేరు తేదీల్లో నిర్వహించే వారు. ఈ ఏడాది ఐదు నుంచి తొమ్మిది క్లాస్?లకు ఒకేసారి దరఖాస్తుల స్వీకరణ, అర్హత పరీక్ష నిర్వహించే ఏర్పాట్లను చేస్తోంది ప్రభుత్వం. ఫిబ్రవరి ఒకటి చివరి గడువు 2024 డిసెంబరు 21వ తేదీ నుంచి గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అంతర్జాలంలో దరఖాస్తు చేసుకునేందుకు చివరి 01-02-2025 వరకు ఉంది. 23 ఫిబ్రవరి



2025న ఎంపిక చేసినటువంటి కేంద్రాల్లో అర్హత పరీక్షను నిర్వహించనున్నారు. ముఖ్యంగా 2025-26 విద్యా సంవత్సరానికి గురుకులంలో పై తరగతులకు దరఖాస్తులు చేసుకోవాలనుకునే విద్యార్థులు మీ-సేవ కేంద్రాల ద్వారా ముందుగా క్యాస్ట్?, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను పొందాల్సి ఉంటుంది. ఈ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. అందుకే అవి మీ దగ్గర ఉంచుకోవడం ఉత్తమం. దరఖాస్తుల స్వీకరణకు ఇంకా సుమారు నెల రోజులే ఉన్నందున సర్టిఫికెట్లను వీలైనంత త్వరగా సిద్ధం చేసుకోవలి అన్నారు.

# దేవస్థాన కమిటీ చైర్మన్ గా ధారావత్ కళ్యాణ్.

**కారేపల్లి, జనవరి 5, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోగల సామ్య తండా గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి 21 మెట్ల గుడి దేవస్థానం నకు ఆదివారం ఆ గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ గ్రామస్తులు 21 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఆలయ చైర్మన్ గా దారావత్ కళ్యాణ్, గౌరవ అధ్యక్షులుగా భూక్య సక్రియ, ఉపాధ్యక్షులుగా లావుడియా నాగేష్, గుగులోత్ రాంబాబు (టీచర్)లను ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా గుగులోతు రాజేష్, కిరణ్, మోతిలాల్ గాంధీ, సంతోష్, గాంధీ, రమేష్, వాంకుడోత్ బస్సీలాల్, రాంబాబు, మహేష్, సక్రు, అశోక్,లకావత్ బస్సీలాల్, నునావత్ నాగేష్, అజ్మీర రవి ,ఇస్లావత్ హీరలాల్,భూక్యా శ్రీను లను ఏనుకున్నారు. ఎన్నికైన కమిటీ సభ్యులు గుడి అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని, ఆలయ అభివృద్ధిని మరింత బలోపేతం చేసి ఆలయాన్ని అభివృద్ధి



పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎలాంటి అవకతవకలకు దోహదపడకుండా గ్రామస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి మీ వంతు కృషి అవసరమని తెలుపుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మన ఇంటిలో అదనపు దుస్తులు మరొకరికి ఉపయోగం

**- ప్రముఖులు రావూరి శ్రీనివాస్ రావు, కటికల సీతారామిరెడ్డి**

**- గాంధీజీ బ్యాంక్ కు పలువురు దాతలు బట్టలు వితరణ**

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

ఆదివారం ఉదయం మధిర పట్టణంలోని అజాద్ రోడ్డులో ప్రముఖ సంఘ సేవకుడు (మధిర ఆశ మిత్ర)ఆరోగ్య పరి వేక్షకులు లంకా కొండయ్య బృందం (లంకా సేవా ఫౌండేషన్ ద్వారా )నిర్వహిస్తున్న మహాత్మ గాంధీ ఉచిత పాత బట్టలు బ్యాంక్ కు మధిర పట్టణంలో పలువురు దాతలు నిన్న ఈరోజు కొండయ్య కు అంద జేసినారు. ప్రముఖ రైతుకుటుంబీకులు రావూరి శ్రీనివాసరావు (మాటూరు పేట )కటికల సీతారామిరెడ్డి (మర్లపాడు ), మరో రైతు కుటుంబీకులు, గద్దం హరీష్ కుమార్, మధిర పట్టణ ఆర్య వైశ్య కుటుంబీకులు మాజీ శివాలయం చైర్మన్ పబ్బతి రమేష్, అదే విధంగా సాయి గంగా వాటర్ ప్లాంట్ యాజమానీ సాయి భక్తులు వంకాయల పాటి నాగేశ్వరావు మిత్ర బృందం, బంజారా కాలనీ ఖమ్మంపాటి వెంకటేశ్వరా స్వామి కుమారుడు ఖమ్మం పాటి రాంబాబు ఇంకా అనేక మంది దయార్ద హృదయులు కొండ య్య కు అందించి కొండ య్య చేసే సమాజసేవకు చేయూత నిస్తూ మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి మన ఇంటి లో అదనపు దుస్తు లు మరొకరికి ఉపయోగపడతాయి అంటూ రావూరి శ్రీనివాస రావు, కటికల సీతా రామిరెడ్డి కొండయ్య సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.









# బీఆర్ఎస్ నేతలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ని, బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని,ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గార్లను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు, కమల్ రాజు ని ఆత్మీయ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

# బెట్టింగ్ యాప్స్ ను నిషేదించాలి.

**ఎన్ వి రాకేష్ పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి.**

**కారేపల్లి జనవరి 5 ప్రజా జ్యోతి :**




విద్యార్థి యువకుల జీవితాలను సర్వనాశనం చేస్తున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను నిషేధించి, సోషల్ మీడియాలో ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వీ రాకేష్ అన్నారు.ఆదివారం స్థానిక సింగరేణి మండల కేంద్రంలో పి వై ఎల్ సింగరేణి మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ విద్యార్థి యువకులు ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ లలో పది రూపాయల నుండి ప్రారంభమై లక్షల రూపాయలు బెట్టింగులు పెట్టి పోగొట్టుకొని అప్పుల పాలై వందలాది మంది యువకులు జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్స్ యాప్స్ వల్ల వేలాది మంది కుటుంబాలు అప్పుల పాలై రోడ్ల మీద పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా చేసుకొని యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్ లలో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని. యువకుల జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ యాప్స్ ను నిషేధించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాము, ప్రశాంత్ ప్రవీణ్ భరత్ హరి దేవరాజు ఉదయ్ పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాతో జోదగాళ్ళ ఆట కట్టు ఎస్సై హరిత

**కల్లూరు, జనవరి 05(ప్రజా జ్యోతి):**



మండల పరిధిలో కోడి పందాలు పేకాటలు గోప్యంగా చెట్ల మధ్యలో ఆడుతున్న వారు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న తరుణంలో వారిని పట్టుకునేందుకు డ్రోన్ కెమెరా వచ్చింది. పేకాట ఆడుతూ పట్టుబడిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ డి హరిత తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహించినా, ప్రోత్సహించిన చర్యలు తప్పవన్నారు.గ్రామాల్లో పేకాట, కోడి పందాలు ఆడుతున్నట్లయితే పోలీస్ స్టేషన్ కి లేదా 100కి డయల్ చేసి తెలపాలని వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని ఆమె అన్నారు. పేకాట,లోన బయట,కాయ్ రాజా కాయ్ లాంటి ఆటలు ఆడుకుంటూ తన జీవితాన్ని నాశనం చేసుకుంటూ కుటుంబాన్ని కూడా చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. చెడు వ్యసనాలకు బానిసలైన కుటుంబాల్లో కలహాలు వచ్చి అప్పులు పాలై ఒక్కొక్క టైంలో ఆత్మహత్యలకు పాల్పడి డబ్బు సంపాదన కోసం దొంగతనాలు చేస్తూ వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు.ఇకనైనా సత్ప్రవర్తనతో ఉండి మీరు మీ కుటుంబాలను కాపాడుకోవాలని, సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఎస్సై డి హరిత మండల ప్రజలకు తెలియజేశారు.

## దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసే మోడీ విధానాలు నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి




నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు పేర్కొన్నారు ఆరోపించారు. ఆదివారం సుందరయ్య భవన్ లో పార్టీ ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సంస్కరణలను వేగవంతంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తుంది అని, ఈ నూతన సంస్కరణలు ఫలితంగా ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయి అని విమర్శించారు. పెట్రోల్ , డీజిల్, గ్యాస్ , ఇతర వస్తువుల ధరలు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయి అని విమర్శించారు. భారత దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని, ఇక ప్రజా సమస్యలు పరిష్కారం చెయ్యకుండా నిత్యం మతల మధ్య చిచ్చు పెట్టే పనిలో వుండటం వల్ల, మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , ఆర్ఎస్ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆదేశాలు మేరకు మైనార్టీల పై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే ప్రజా ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో వున్న ప్రజా సమస్యలపై రాబోయే కాలంలో పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, నాయకులు ఏం ఏ జబ్బర్, ఏస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, ఎస్.కె మీరా సాహిబ్, భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, పి.నాగసులోచన, వజేనేపల్లి శ్రీనువాసురావు, ఉపేంద్ర, ఎస్.కె నాగులు మీరా, బండారు యాకయ్య, నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాఘమయి దయానంద్

కల్లూరు జనవరి 05(ప్రజా జ్యోతి):



మండల కేంద్రం ఎన్ఎస్పి లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల(బాలికల) పాఠశాల-కళాశాలను ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆదివారం హాస్టల్ లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి, విద్యార్థిని లతో కలిసి భోజనం చేస్తూ రోజువారి భోజన విధానం, పరిశుభ్రత, భద్రత గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో ఉన్న పరిసరాలను, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం గురించి పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం జరిగింది. కాబట్టి కాంట్రాక్టర్లు విద్యార్థులకు నాణ్యమైన సరుకులతో రుచికరమైన భోజనం అందించాలని లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యం బాబు, ఎంపీడీవో చంద్రశేఖర్, మట్ట రామకృష్ణ, నోటి కృష్ణారెడ్డి, శివా నాయక్, పేరెంట్స్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కపిల్ చిట్ ఫండ్ బ్రోచర్ ప్రారంభించిన ఎండి జే రాజ్ కుమార్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి




ఆదివారం గ్రాండ్ గాయత్రి హోటల్లో ఖమ్మం కపిల్ చిట్ ఫండ్ ఎండి జె రాజ్ కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి కపిల్ చిట్ బ్రోచర్ని ఓపెనింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ కపిల్ చిట్ ఫండ్ సంస్థ మొట్టమొదట 1981 కరీంనగర్ లో స్థాపించబడి 45 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. నూతన సంవత్సరంలో కొత్త వరవడితో కొత్త కొత్తగా ఉండాలని జనవరి 2025 నుంచి జూన్ వరకు జరిగే క్యాంపెయిన్ మార్కెటింగ్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో ప్రతి ఒక్కరూ చురుకుగా పనిచేస్తూ కొత్తవరవడిని సృష్టిస్తూ అందరూ మొదటి ర్యాంకులో ఉండేటట్టు చూసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఆరు నెలల వ్యాపారంలో టాప్ జోన్ బిజినెస్ చేసి టాపర్ గా నిలిచిన ఏజెంట్లను ఘనంగా సత్కరించడం జరిగింది. నెంబర్ వన్ ఏజెంట్ గా పసుమర్తి శ్రీనివాసరావు, రెండవ స్థానం నిలిచిన పిట్టల నాగేశ్వరావు నిలిచారు. అందుకుగాను ఇరువురిని గజమాల, శాలువతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా స్తంభాద్రి బ్రాంచ్ టాప్ ఏజెంట్ గా కోట రంగయ్య ఇతర బ్రాంచ్ టాపర్ ఏజెంట్లను శాలువా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ వి మధుకర్, రోటరీ నగర్ బ్రాంచ్ మేనేజర్ ఎన్ సమ్మయ్య, జడ్పీ బ్రాంచ్ మేనేజర్ జి రాజు, గాంధీచౌక్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ తిరుపతిరావు, స్తంభాద్రి బ్యాచ్ మేనేజర్ ఎస్ వెంకటేశ్వర రెడ్డి, ఇతర మేనేజర్లు పాల్గొన్నారు. మా మిత్రులకు శ్రేయోభిలాషులకు, ఏజెంట్ మిత్రులకు, అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## గౌడ్ లు రాజకీయంగా చైతన్యమంత మవ్వాలి

- గౌడ్ ల సంక్షేమానికి కృషి నాయుడు సత్యనారాయణ గౌడ్
- గౌడ సంఘాలన్నీ ఐక్యమవ్వాలి బాలసాని
- జిల్లావ్యాప్తంగా గౌడ సంఘాలన్నింటిని ఒకే వేదిక మీదకు తెచ్చేందుకు కృషి చేస్తాం అమరగాని


ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



గౌడ్ ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని , అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్ అన్నారు. శ్రీ బాలాజీ ఎస్టేట్స్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో నాయుడు సత్యనారాయణ గౌడ్ ను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాట్లాడుతూ గౌడ్ యొక్క సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని , గౌడన్నల సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడన్నలు అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని , పార్టీలకతీతంగా సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు . బీసీ గణన పూర్తయ్యాక మెజారిటీ స్థానాలు బీసీలకు కేటాయించనున్నట్లు అయన తెలిపారు . ఖమ్మం జిల్లా నుండి గౌడ బిడ్డను చట్టసభలకు పంపుదామని , దానికి అందరూ సహకారం తీసుకోవాలన్నారు . పెండింగ్ లో ఉన్న గౌడన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు . మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ అన్ని గౌడ సంఘాలను ఏకం చేసి గౌడ్ ల ఐక్యత ధ్యేయంగా పనిచేయాలన్నారు . గౌడ విద్యార్థుల వసతి కోసం త్వరలోనే గౌడ హాస్టల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటామన్నారు .గౌడ లను సంఘటిత పరుస్తూ అన్ని రంగాల్లో మన వారి అభివృద్ధి ధ్యేయంగా గోపా పనిచేయాలన్నారు . గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమర గాని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ గౌడన్న లు సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు . తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ కత్తి నెహ్రూ గౌడ్ మాట్లాడుతూ సమాజంలోని వివిధ రంగాల వృత్తి నిపుణులను ఐక్యం చేస్తూ విద్యా, ఉద్యోగ , ఉపాధి మరియు రాజకీయ రంగాలలో గౌడ్ అన్నలు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అన్నారు . ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు పోతగాని కృష్ణారావు గౌడ్ , రేఖల భాస్కరరావు గౌడ్ , వడ్డెబోయిన నరసింహారావు గౌడ్ , వత్సవాయి రవి గౌడ్ , నూతి సత్యనారాయణ గౌడ్ , బోడపట్ల వెంకన్న గౌడ్ , శ్రీనివాసరావు గౌడ్ , డా. కేసగాని రాజశేఖర్ గౌడ్ , యార్లగడ్డ నరసింహారావు గౌడ్ , నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ , బిచ్చల తిరుమలరావు గౌడ్ , విద్యా సంస్థల అధినేత ఈవి రమేష్ గౌడ్ , గోపా. రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్ళ పెల్లి రామక్రిష్ణ , ముక్క శేఖర్ గౌడ్ , బెల్లంకొండ శరత్ గౌడ్ , దానయ్య గౌడ్ , తలుపులూరి సుజాత గౌడ్ , తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ , కుక్కల నాగేశ్వరరావు గౌడ్ , చేబ్రోలు ఇంద్రసేన గౌడ్ , తిరుపతమ్మ గౌడ్ ఝాన్సీ గౌడ్ , కవిత గౌడ్ , కోసూరు శ్రీనివాస్ గౌడ్ , నాగేశ్వరరావు గౌడ్ , తల్లాడ వెంకన్న గౌడ్ , లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## బీటెక్ విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత

కల్లూరు జనవరి 05(ప్రజా జ్యోతి):




నిరుపేద కుటుంబానికి చెందిన బీటెక్ విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక చేయూత. పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన నిరుపేద కుటుంబం నుండి బీటెక్ చదువుతున్న అక్క తమ్ముడు దామాల అమూల్య అరవింద్ కుమార్ లు చిన్న వయసులో తండ్రి అజయ్ కుమార్ కూలి పనికి వెళ్లి ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. వారికి ఇల్లు కూడా సరిగా లేని పరిస్థితి. తల్లి కాయ కష్టం చేస్తూ పిల్లలను కూడా అప్పుడప్పుడు పనికి తీసుకెళ్తూ పెద్ద చదువులు వరకు తీసుకు రాగలిగింది. కానీ ఫీజులు భరించలేక స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావును సంప్రదించగా వారి వివరాలు తెలుసుకొని ఫౌండేషన్ అధినేత శ్రీవ్యాల్ కు సమాచారం అందించడంతో వారి పరిస్థితి తెలుసుకున్న ఆయన చెలించిపోయి వెంటనే వారి ఫీజుల కొరకు రూ. 42 వేల 500 రూపాయల చెక్కును స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి ద్వారా పంపించగా వారు దామాల వెంకటరమణ గృహానికి చేరుకొని గ్రామ పెద్దలు ఉబ్బన బాబురావు, రామకృష్ణ ల సమక్షంలో విద్యార్థులు, వారి తల్లి వెంకటరమణ కు చెక్కును అందించారు. బిడ్డల చదువులు ఆగిపోతాయేమోనని భయపడ్డ ఆ తల్లి స్ఫూర్తి ఫౌండేషన్ వారు అందించిన సహాయానికి కుటుంబం తరపున కృతజ్ఞత తెలియజేశారు.